
మృతుడి కుటుంబానికి బియ్యం అందిస్తున్న నాయకులు

## మృతుడి కుటుంబానికి చేయూత

లింగాలఘనపురం, డిసెంబర్ 13 : మండల కేంద్రానికి చెందిన గౌడ కులస్తుడు బెజ్జం ఎల్లయ్య ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని బుధవారం గౌడకుల పెద్దలు పరామర్శించారు. అనంతరం 50 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో గౌడకుల పెద్దలు బోయిని స్వామి, బెజ్జం ఆంజనేయులు, బోయిని యాదగిరిస్వామి, పుల్కారం స్వామి, ఎడ్ల రాజు, ఎడ్ల యాకూబ్, ఒద్ది కుమార్, గంగదేవి క్రాంతికుమార్, ఎడ్ల వసంత్, రాగుల యాదగిరిస్వామి, ఒద్ది ఆంజనేయులు పాల్గొన్నారు.

## బస్సు దిగుతూ కిందపడి ఒకరి మృతి

ఏటూరునాగారం, డిసెంబర్ 13 : ఆర్టీసీ బస్సు దిగుతూ అదుపుతప్పి కింద పడడంతో ఒకరు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బుధవారం సాయంత్రం వరంగల్-2 డిపోకు చెందిన బస్సు హనుమకొండకు వెళ్తున్న క్రమంలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన మాడవి మంగాలు (50) బస్ ఎక్కాడు. కండక్టర్ టికెట్ కోసం అడగగా భద్రాచలం వెళ్లాలని చెప్పడంతో ఇది వెళ్లదనిచెప్పాడు. ఆకులవారిఘనపూర్‌లోని అమ్మ హాస్పిటల్ సమీపంలో బస్సు స్లో చేస్తుండగా మంగాలు దిగుతూ అదుపుతప్పి కిందపడిపోయాడు. తలకు గాయం కావడంతో అంబులెన్స్‌లో సామాజిక వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై కృష్ణ ప్రసాద్ మృతికి సంబంధిచిన వివరాలు సేకరించి బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆర్టీసీ డీఎం సురేశ్ విచారణ చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★మాస్టర్ ఫుట్‌వేర్, మండిబజార్, వరంగల్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. వెంటనే సంప్ర: M. అస్లాం, సెల్: 9700909950
NTW-000

★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

బిజినెస్ ఆఫర్
★డైలీ సేల్స్ ప్రోడక్ట్స్ బిజినెస్ కోసం 2 లక్షలు ఇన్వెస్ట్‌మెంట్ చేయగలవారు సంప్రదించండి. వారాకి 14 వేలు ఆదాయం ఉంటుంది./శ్రీ విజయలక్ష్మి వెజ్ నాన్-వెజ్ పచ్చళ్ళు & కిరాణా ప్రొడక్ట్ జనగాం 8143909459
NTW-0000

CHANGE OF NAME
I, JIBY KANDATHINKARA (Old Name) S/o THOMAS KANDATHINKARA JOSEPH # 16-33, KARUNAPURAM, VIDYANIKETHAN JR COLLEGE, PEDDAPENDIALA, HANAMAKONDA, TS. Hence I changed my name as JIBY THOMAS (New Name) S/o THOMAS KANDATHINKARA for all my future purposes.

CHANGE OF NAME
★ I, the undersigned HOORUNNISA CISHTY BEGUM (New Name), Previously called HOORUNNISA CHISHTI BEGUM (Old Name), R/o H.No. 20-11-155/1, Middile Fort, Khila Warangal, Warangal Dist-506005, T.S. India and solemnly declare.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# ఓటరు నమోదుకు మరో చాన్స్..

- కొత్త ఓటర్లు, సవరణ, తొలగింపునకు అవకాశం
- జాబితాలో పేరు లేకుంటే నమోదు చేసుకోవచ్చు
- 2024 జనవరి 1 నాటికి 18 ఏండ్లు నిండిన వారు ఓటు హక్కుకు అర్హులు
- గ్రామ పంచాయతీ, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం


(ఫైల్)

జనగామ, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ) : ఓటు హక్కు నమోదు కోసం కేంద్ర ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల కోసం ఇదివరకే ఓటరు నమోదును చేపట్టిన జిల్లా యంత్రాంగం..త్వరలో జరుగనున్న గ్రామ పంచాయతీ, లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా మరోసారి ఓటరు నమోదు, సవరణ చేపడుతున్నది. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏండ్లు నిండిన యువతీయువకులకు దరఖాస్తు చేసుకునే వీలు కల్పించింది. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వచ్చే ఏడాది జనవరి 6వ తేదీన ముసాయిదా జాబితాను, ఫిబ్రవరి 8న ఓటరు తుది జాబితాను విడుదల చేసేందుకు అధికారులు ప్రణాళిక రూపొందించారు. ఓటు నమోదుపై జిల్లాలో మరోసారి విస్తృత ప్రచారం నిర్వహించేందుకు సమాయత్తం అవుతున్నారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో కొత్త ఓట్ల నమోదు, సవరణలకు సంబంధించి బూత్ స్థాయిల్లోనూ బీఎల్‌వోలు దరఖాస్తులు స్వీకరించేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. మరోపక్క ఈసారి స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కళాశాలల్లోనే కొత్త ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించేలా చర్యలు తీసుకోబోతున్నారు. ఎన్నికల సమయంలో ఓటరు జాబితాలో తమ పేర్లు గల్లంతయ్యాయనే మాటకు తావులేకుండా ప్రస్తుతం ఉన్న ఓటరు జాబితాను పరిశీలించుకొని పేర్లు లేకుంటే మళ్లీ నమోదు చేసుకోవడం.. తప్పులు దొర్లినా సవరించుకోవడం, ఎక్కడైనా డబుల్ ఎంట్రీ ఉంటే తొలగించుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించింది.

**జిల్లాలో ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం..**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రూపొందించిన ఓటరు జాబితా ప్రకారం జనగామ జిల్లాలో మొత్తం 7,37,753 మంది ఓటర్లున్నారు. వీరిలో పురుషులు 3,67,143 మంది, స్త్రీలు 3,70,590 మంది, థర్డ్‌జండర్ 20 మంది ఉన్నారు. జనగామ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,37,108 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 1,18,160 మంది, స్త్రీలు 1,18,939 , థర్డ్‌జెండర్ 9 మంది ఉన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ సెగ్మెంట్‌లో మొత్తం ఓటర్లు 2,49,155 మందికి గాను పురుషులు 1,23.675 మంది, స్త్రీలు 1,25,479 మంది, ఒకరు థర్డ్‌జెండర్ ఉన్నారు. పాలకుర్తి సెగ్మెంట్‌లో మొత్తం ఓటర్లు 2,51,490 మందికి గాను పురుషులు 1,25,308 మంది, స్త్రీలు 1,26,172 మంది, థర్డ్‌జెండర్ 10 మంది ఉన్నారు. ఇప్పటికే ఓటరుగా నమోదైన వారు తమ ఓటు ఉన్నదో..లేదో.. జాబితా ద్వారా పరిశీలించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఓటరు జాబితాలో పేరు లేనివారు కొత్త ఓటరుగా పేర్లు నమోదుకు దరఖాస్తు చేయాలని అధికారులు కోరుతున్నారు. ఫిబ్రవరిలో విడుదల చేసే జాబితా నాటికి జిల్లాలో ఓటర్ల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉంది.

**ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నమోదుకు చాన్స్..**

ఎన్నికలతో సంబంధంలేకుండా అర్హులైన ప్రతీ పౌరుడు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ఓటరు నమోదు చేసుకునే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఓటరు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో? లేవో? అనేది తెలుసుకునేందుకు ఓటరు హెల్ప్‌లైన్ మొబైల్ యాప్, ఎన్ఎస్‌పీ పోర్టల్, పట్టణం లేదా గ్రామంలోని కామన్ సెంటర్, బూత్ స్థాయి అధికారులు, సహాయ ఎలక్టోరల్ అధికారి, మీసేవ కేంద్రాల్లో సరిచూసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ నిరక్షరాస్యుడైతే 1950 టోల్‌ఫ్రీ ఫోన్ నంబర్ ద్వారా తెలుసుకోవచ్చు. అర్హులంతా ఓటరుగా నమోదయ్యారా? లేదా? అన్నది ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు పరిశీలిస్తారు. ఇందులో భాగంగా ఓటర్లుగా నమోదు కాని వారి వివరాలు, చనిపోయిన, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడిన వారి వివరాలను సేకరిస్తారు. దాని ప్రకారం పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ చేపట్టి, ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేస్తారు. షెడ్యూల్ ప్రకారం ఓటర్ల నమోదు సరిగా ఉందా.. లేదా అని జాబితాలో పరిశీలించుకొని పేరు, ఇంటి పేరు, తండ్రి, భర్త పేరు, వయస్సు వివరాల్లో తప్పులుంటే సవరణలకు అవకాశం ఉంటుంది. కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు ఫారం-6, డబుల్ ఎంట్రీ ఉంటే జాబితాలో ఓటు తొలగించుకునేందుకు ఫారం-7, సవరణలకు ఫారం-8, అడ్రసు, ఓటు మార్పిడి కోసం ఫారం-8ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోల వద్ద, సంబంధిత తహసీల్దార్ కార్యాయాలు, ఆర్‌డీవో కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరించడం సహా ఆన్‌లైన్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

**జనవరి 6న డ్రాఫ్ట్ విడుదల**

ఓటర్ల జాబితా పరిశీలన, సవరణ, కొత్త ఓటర్ల నమోదు కోసం మరోసారి అవకాశం కల్పించిన ఎన్నికల సంఘం బీఎల్‌వోలను ఇంటింటికీ పంపించి ఓటరు వారీగా సమాచారం సేకరిస్తారు. సెక్షన్లు, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ చేపట్టి జనవరి 6న ఓటరు జాబితా ముసాయిదా ప్రకటించి డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించిన తర్వాత ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా విడుదల చేస్తుంది. మార్పులు, చేర్పులతో కూడిన ఖరారు చేసిన జాబితాను ఎన్నికల సంఘానికి నివేదించి అనుమతి పొందిన తర్వాత డాటాబేస్ విధానంలో జాబితాను ప్రింటింగ్ పూర్తి చేసిన తర్వాత తుది ఓటరు జాబితాను విడుదల చేస్తారు.

# అందరి సహకారంతో ఎన్నికలు విజయవంతం

**స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో రామ్మూర్తి**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో వాసం రామ్మూర్తి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 13 : అసెంబ్లీ ఎన్నికలను అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో వాసం రామ్మూర్తి అన్నారు. పోలింగ్‌లో సహకరించిన ఓటర్లతోపాటు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని రైతువేదిక భవనంలో ఎన్నికల సక్సెస్ మీట్ నిర్వహించారు. దీనికి తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎన్నికల విధులు నిర్వర్తించిన వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఎదుర్కొన్న సమస్యలను, వాటిని పరిశీలించిన తీరు, మెళకువలను అవగాహన చేసుకున్నట్లు తెలిపారు. గమనించిన సమస్యలను పై అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించామన్నారు. అనంతరం ఆర్డీవో రామ్మూర్తి మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో అటెండర్, అంగన్‌వాడీ టీచర్ నుంచి అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వరకు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిర్వహణను విజయవంతం చేశారని తెలిపారు. పోలీస్ శాఖ సైతం పూర్తి స్థాయిలో శ్రమించిందన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏమైనా మార్పులు, చేర్పులుంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఎన్నికల్లో ఎదుర్కొన్న సమస్యలను వచ్చే పార్లమెంట్ ఎన్నికల వరకు పరిష్కరించుకునేలా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు డీ వెంకటేశ్వర్లు, వినయలత, సరస్వతి, ఆంజనేయులు, యుగేందర్, కోమి, ట్రెసా అధ్యక్షుడు బాశెట్టి హరిప్రసాద్, ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐలు శ్రీనివాస్ రెడ్డి, సట్ల రాజు, డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్, డీటీ రాజేశ్, ఆర్ఐ రవీందర్ పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

జఫర్‌గఢ్, డిసెంబర్ 13 : ప్రమాదవశాత్తు చెరువులో జారిపడి ఒకరు మృతి చెందిన ఘటన మండలంలోని సాగరం శివారు దంశా చెరువులో వెలుగు చూసింది. ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. టీబీ తండాకు గుగులోత్ దస్రు(46) రెండు రోజుల క్రితం వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్లాడు. మరుసటి రోజు వరకూ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఈ క్రమంలో బుధవారం దంశా చెరువులో మృత దేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో చెరువులో పరిశీలించగా మృతదేహం దస్రుదని గుర్తించారు. కాలుజారి దస్రు చెరువులో పడి మృతి చెందినట్లు మృతుడి భార్య బుజ్జమ్మ, కుమారుడు రాజ్‌కుమార్ తెలిపారని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## ఉపాధి కల్పించాలని ఆటోడ్రైవర్ల ఆందోళన


జనగామలో నిరసన వ్యక్తం చేస్తున్న ఆటో డ్రైవర్లు

జనగామ చౌరస్తా, డిసెంబర్ 13 : ఆటో డ్రైవర్ల ఉపాధిని దెబ్బతీసేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్స్ యూనియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షుడు నామాల నర్సింహ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరిట మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయంగా ఆటో డ్రైవర్లకు ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు జేరిపోతుల కుమార్, ఉస్మాన్, మచ్చ శ్రీనివాస్, విఠల్, హైమద్, రాజు, లింగమూర్తి, రవి, ఐలయ్య పాల్గొన్నారు.